క్లుప్తంగా

పరిగి పాదయాత్రకు తరలిరావాలి

మహమ్మదాబాద్: పరిగి నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ టీ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టే పాదయాత్రకు ప్రతి కార్యకర్త తరలి రావాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేఎం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం సాయంత్రం 4గంటలకు రంగాపూర్ నుంచి పరిగి పట్టణం వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌తో పాటు జిల్లా ఇన్‌చార్జి మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరవుతున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల నుంచి గ్రామకమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

హైకోర్టు తీర్పుపై హర్షం

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: డీఎస్సీ 2003 నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు పాత పెన్షన్ స్కీంను అమలు చేయాలని కోర్టు తీర్పు ఇవ్వడాన్ని 2003 పాత పెన్షన్ స్కీం పోరాట సమితి సమన్వయ కర్త మహమూద్ బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయులు చేసిన పోరాటం ఫలించిందని, ఉత్తర్వులను అనుసరించి ప్రభుత్వం వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

గండేడ్: వికలాంగులు, వితంతువులు, వృద్ధుల పింఛన్లు పెంచాలని ఆగస్టు 13న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర బిక్షపతి తెలిపారు. పింఛన్‌దారుల మహాగర్జనకు ప్రతి వికలాంగుడు, వితంతువులు హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీనివాస్, వెంకటయ్య, మహేందర్, జయపాల్‌రెడ్డి, రాజేందర్ రెడ్డి ఉన్నారు.

మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడి నియామకం



మెట్టుగడ్డ: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఇమ్మడి పురుషోత్తంను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ నియామక పత్రాన్ని అందజేశారు. హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర మున్నూరు కాపు సంఘం సమావేశంలో తనను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించడం పట్ల రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు బాదినేని రాజేందర్, నాయకులు మున్నూరు జైపాల్ పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలి

స్టేషన్ మహబూబ్‌నగర్: రాష్ట్ర కెబినెట్ ఆమోదించిన బీసీ రిజర్వేషన్ బిల్లును భారత రాష్ట్రపతి ఆమోదించాలని తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హనీఫ్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. తమిళనాడు ప్రభుత్వం తరహాలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధమైన రక్షణ కల్పించాలని కోరారు. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ సబ్బండ వర్గాలకు సమన్యాయం చేసేందుకు చేస్తున్న కృషి, పోరాటం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.

రిజర్వేషన్లు కల్పించాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 9వ షెడ్యూల్‌లో చేర్చడం కుదరదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు చెప్పిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే రిజర్వేషన్లను ఆమోదించాలని బీసీ విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పీయూలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడారు. ఎంపీ డీకే అరుణ, రామచందర్‌రావు ఇద్దరు బీసీ నేత శాంతకుమార్‌ను అవమానపర్చడం సరైన పద్ధతి కాదని, బీసీలను రాజకీయంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో తాయప్ప, రవీందర్, సుబాన్, దేవరాజు,శ్రీను, హరిచంద్ర, కాశి పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: టీయూఎఫ్‌ఐడీసీ ద్వారా నగర పరిధిలో రూ.30 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను బుధవారం ఎస్ఈ చిన్నారావు పరిశీలించారు. ముఖ్యంగా తెలంగాణచౌరస్తా నుంచి జిల్లా కోర్టు వరకు నిర్మించిన బీటీ, న్యూగంజ్ నుంచి టీడీగుట్ట చౌరస్తా వరకు, మెయిన్ రోడ్డు నుంచి షాషాబ్‌గుట్టతండా వరకు, అలాగే బాలాజీనగర్ లో పూర్తయిన సీసీరోడ్లతో పాటు ప్రభుత్వ ఎంవీఎస్ డిగ్రీ కళాశాల సమీపంలో కొత్తగా నిర్మిస్తున్న పార్కు ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ కార్పొరేషన్ ఇంజినీరింగ్ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఈ యు.బస్వరాజ్, డీఈఈలు సందీప్‌వరల్డ్, నర్సింహ, ఏఈలు నుస్రత్ మొహియుద్దీన్, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

నిత్యం విద్యుత్ అంతరాయమే!

- అస్తవ్యస్తంగా సరఫరా..
- ముళ్లపొదల్లో ట్రాన్స్‌ఫార్మర్లు.. చెట్లకొమ్మల్లో విద్యుత్ తీగలు
- విద్యుత్ రావడం, పోవడం తెలియక రైతుల అవస్థలు
- అధికారుల నిర్లక్ష్యమే కారణం



టేకుచెట్లకు తగులుతున్న విద్యుత్ తీగలు



చెట్ల పొదల్లో వెంకట్‌రెడ్డిపల్లి గ్రామానికి సరఫరా చేసేవిద్యుత్ బుడ్డు, ట్రాన్స్‌ఫార్మర్

మహమ్మదాబాద్: విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నిత్యం 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామన్న ప్రభుత్వ లక్ష్యానికి అధికారులు తూట్లు పొడుస్తున్నారు. గ్రామాల్లో గృహ వినియోగానికి, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. మహమ్మదాబాద్ మండల వ్యాప్తంగా 22 గ్రామ పంచాయతీలు, 15 అనుబంధ గ్రామాలున్నాయి. గ్రామాల్లో 3,800 బోరుబావులు, బోరు మోటార్ల కనెక్షన్లు ఉండగా, 7100 గృహవినియోగానికి కనెక్షన్లు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో వ్యవసాయం, గృహ వినియోగాలకు కలిపి 1286 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. గతంలో కంటె ఎన్నో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఎక్కువ ఉన్నా విద్యుత్ సరఫరాలో మాత్రం నిర్లక్ష్యం కనబడుతోంది.

ముళ్లపొదల్లో.. చెట్లకొమ్మల్లో ట్రాన్స్‌ఫార్మర్లు..

నిత్యం వినియోగించే విద్యుత్ సరఫరా కోసం ఎంతో మంది అధికారులు విద్యుత్ సిబ్బంది పనిచేస్తున్నా విద్యుత్ సరఫరా అంతరాయంలో మాత్రం సమయం లేకుండా పోతోంది. అందుకు ఒకేకారణం, ఎక్కడ చూసినా ముళ్లపొదల్లో అస్తవ్యస్తంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు దర్శనమిస్తున్నాయి. మరోవైపు 11కేవీ 33కేవీ విద్యుత్‌లైన్ తీగలకు చెట్లు కొమ్మలు తగులుతున్నాయి. దీంతో నిత్యం గాలివాన వచ్చినప్పుడల్లా ట్రాన్స్‌పార్మర్ల ఫ్యూజులు నిలబడలేక మరోవైపు విద్యుత్‌సబ్‌స్టేషన్లలో సహితం బ్రేకర్లు పడిపోయి నిత్యం అవస్థలు ఎదురవుతున్నాయి. ఎక్కడ పనిచేస్తున్న సిబ్బంది అక్కడ విద్యుత్ లైన్లకు ఎలాంటి చెట్లు తగలకుండా చూసుకుంటే ఇలాంటి ఇబ్బందులు ఉండవు.

వినియోగానికి అంతరాయం..

ఉచిత విద్యుత్ 24గంటలు ఇస్తున్నామన్న అధికారులు నేడు గంటల తరబడి వివిధ కారణాలతో సరఫరాలో కోతలు విధిస్తున్నా అడిగేవారే కరువయ్యారు. వ్యవసాయాన్నే నమ్ముకున్న రైతులు పంటలు సాగుచేద్దామనుకుంటే విద్యుత్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి. చినుకు పడితే చాలు గంటల తరబడి విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది. ఇటు వ్యవసాయానికే కాకుండా గృహ వినియోగాలకు కూడా తీవ్ర అంతరాయం కలుగుతోంది.

సరఫరాకు సమయం లేదు..

వ్యవసాయానికి, ఇళ్లల్లో వినియోగానికి విద్యుత్ సరఫరా ఎప్పుడు చేస్తారో, ఎప్పుడు బంద్ చేస్తారో తెలియదు. సమయపాలన లేదు. సమయపాలన ఉంటే రైతులు బోర్లుపెట్టుకోవడానికి ఓ నిర్ణయానికి వస్తారు. దీంతో ఎంతసాగు చేసుకోవాలో కూడా అర్థమ వుతుంది. అధికారులు, సిబ్బందిదే నిర్లక్ష్యం. ఇకమీదట ఇలా జరుగకుండా చూడాలి.



– చౌదరి శ్రీనివాస్, రైతు గాధిర్యాల్

విద్యుత్‌సరఫరా అంతరాయం లేకుండా చూస్తా....

ఆయా గ్రామాలకు వ్యవసాయ బోర్లకు సరఫరా చేసే విద్యుత్ తీగలకు, ట్రాన్స్‌ఫార్మర్లు చెట్లు తగలకుండా చూస్తాం. ఇప్పటికే చాలా గ్రామాల్లో ఇలాంటి సమస్యలేకుండా చేశాం. ఇటీవల జూలపల్లికి వెళ్లేలైన్‌కు సమస్య ఉంటే చెట్లుకొట్టించి సరఫరాలో అంతరాయం లేకుండా చేశాం. ఇంకా ఎక్కడ ఉన్నా త్వరలో చెట్లు తొలగిస్తాం.

– సత్యనారాయణ, ఏఈ మహమ్మదాబాద్

చదరంగంలో మేధాశక్తి పెంపు



ఎస్‌ఆర్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు చెస్‌బోర్డులు అందిస్తున్న ఎంఈఓ రాజునాయక్

మహమ్మదాబాద్: మేధాశక్తిని పెంపొందించే ఆట చెస్ ఒక్కటేనని, అలాంటి చెస్ క్రీడకు అధిక ప్రాధాన్యత నివ్వాలని మండల విద్యాధికారి రాజునాయక్ తెలిపారు. పాలమూరు ఎస్‌ఆర్‌ఐ ఫోరం ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని 38 పాఠశాలలకు గాను 178 చెస్‌బోర్డులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంట్లో అందరూ కూర్చోని ఆడేఆట చెస్ ఒక్కటేనని, అలాంటి ఆట ప్రస్తుతం ప్రపంచమంతా విద్యార్థుల్లో, పెద్దల్లో మేధాశక్తిని పెంచుతుందన్నారు. 'చలో దోస్త్‌చెస్ ఆడుదాం' అన్న సంకల్పంతో చెస్‌బోర్డులను పంచుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాలమూరు ఎస్‌ఆర్‌ఐ కన్వీనర్ మైపాల్‌రెడ్డి, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వెంకటేశ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం నారాయణ, మాజీ ఎంపీపీ శాంతిబాయి, అక్బర్, రహీం, హెచ్‌ఎం పాండురంగారెడ్డి ఉన్నారు.

డబ్బాలు తొలగించాలని కలెక్టర్ ఆదేశం



దేవరకద్ర రూరల్: దేవరకద్రలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ప్రభుత్వ స్థలంలో అక్రమంగా వేసుకున్న డబ్బాలను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని బుధవారం కలెక్టర్ విజయేందిర బోయి తహసీల్దార్ కృష్ణయ్యను ఆదేశించారు. దేవరకద్రకు ఇటీవల కోర్టు మంజూరు కావడంతో నూతన భవనం ఏర్పాటు చేసే వరకు తాత్కాలికంగా పాత ఎంపీడీఓ కార్యాలయంలో కోర్టును ఏర్పా టు చేయనున్నారు. అందులో భాగంగానే భవన పరిశీలన సమయంలో భవనానికి అనుకోని, మరి యు తహసీల్దార్ కార్యాలయం ఎదుట డబ్బాలు ఉండటాన్ని కలెక్టర్ గమనించారు. వాటి యజమానులతో మాట్లాడి వెంటనే తొలగించాలని, అలాగే నిర్ణీత సమయంలోపు కోర్టు ఏర్పాటుకు భవనం సి ద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

పౌరహక్కులను కాపాడుకోవాలి



గాధిర్యాల్‌లో పౌరహక్కులపై అవగాహన కల్పిస్తున్న ఆర్‌ఐ, ఎస్‌ఐ

మహమ్మదాబాద్: ప్రతి వ్యక్తి పౌరహక్కులను కాపాడుకోవాలని ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి, ఆర్‌ఐ హైమద్ తెలిపారు. బుధవారం మండలంలోని గాధిర్యాల్ గ్రామంలో పౌరహక్కులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌరులకు ఉన్న తమ హక్కులను అందరు కలిసి కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. అంటరాని తనం ఎక్కడైతే ఉంటుందో అక్కడ అరాచకాలు అల్లర్లు ఎక్కువగా ఉంటాయని, అలాంటి వాటికి తావియకుండా అందరూ కలిసి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి హాజీ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

నవాబుపేట: పౌర హక్కులు కాపాడాల్సిన అవసరం ఉందని ఎస్‌ఐ విక్రమ్ తెలిపారు. మండలంలోని తీగలపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలగించాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థుల ఎంపిక





చిన్నచింతకుంట: మండలంలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన విద్యార్థులు టీ సుచిత్ర, సాయి కిరణ్‌లు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 29న వనపర్తి జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో వారు పాల్గొన్నారు. టి.సుచిత్ర 60 మీటర్ల పరుగు పందెంలో, బ్రాండ్ జంపులో గెలిచి మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించింది. సాయికిరణ్ బ్రాండ్ జంప్‌లో పాల్గొని గెలిచి మొదటి స్థానంలో నిలిచాడు. ఇరువురు విద్యార్థులు వచ్చేనెల 7న జనగాం జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొననున్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక కావడంపై గ్రామస్తులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి



సమీక్ష నిర్వహిస్తున్న జెడ్పీసీఈఓ వెంకట్‌రెడ్డి

జడ్చర్ల టౌన్: గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మరింత వేగవంతం చేయాలని జెడ్పీసీఈఓ వెంకట్ రెడ్డి సూచించారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచా యతీ కార్యదర్శులు, ఎంపీఓ, ఏపీఓ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ఆయన సమీ క్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాల వారీగా ఇందిరమ్మ ఇళ్లు, పీఎంఏవై ఎస్ఎస్‌జీ 25 సర్వే, ఉపాధి హామీ సోషల్ ఆడిట్ అభ్యంతరాలు, ఇంకుడు గుంతల నిర్మాణం, ఆస రా పింఛన్లు, ఉపాధి హామీ పే రామీటర్లపై సమీక్ష జరిపారు. అ లసత్వం ప్రదర్శించకుండా విధుల్లో పూర్తి నిబద్ధతతో పనిచేయాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ విజయ్‌కుమార్, ఎంపీఓ సరోజలు పాల్గొన్నారు.

‘ఎన్టీఆర్’లో ఓరియంటేషన్

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో టీఎస్‌కేసీ ఆధ్వర్యంలో ఉమీద్ ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందాలంటే ఇటువంటి శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొనాలని, తప్పకుండా వారి పేరును నమోదు చేశాసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హరిబాబు, స్వరూప, నంది, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకు వద్ద మురుగు.. తాగేదెలా?

భూత్పూర్: మండలంలోని కొత్త మొల్గర గ్రామంలోని కర్వెనకు వెళ్లే దారిలో నెలల తరబడి నీటి ట్యాంకు వద్ద నిల్వ ఉన్నా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి శుక్రవారం వైద్య సిబ్బంది డ్రై డే, ఫ్రైడే కార్యక్రమం నామ మాత్రంగా చేపడుతున్నారు. వాట్సప్ ఫొటోలో తమపై అధికారులకు కార్యక్రమం చేపడుతున్నామని చెప్పడానికి గ్రామాల్లో కొన్ని ఇళ్లు తిరిగి డ్రమ్ములు, హౌస్‌లల్లో ఉన్న నీరు పారవేస్తున్నారు. కొత్తూర్‌లో మిషన్ భగీరథ నీటి పైప్‌లైన్ లీకైన పట్టించుకోవడం లేదు. గ్రామంలో మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు కుళాయిలు బిగించకపోవడంతో నీరు వృథా అవుతోంది. గ్రామంలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గ్రామ కార్యదర్శులు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు పోతారో తెలియదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.



కొత్త మొల్గరలో నీటి ట్యాంకు వద్ద నిలిచిన మురుగు

భారీ కొండచిలువ కలకలం

మరికల్: వెంకటాపూర్ శివారుల్లోని ఓ రైతు వ్యవసాయ పొలంలో పది అడుగుల కొండచిలువ పట్టుబడింది. బుధవారం సూరహరి అనే రైతు పొలంలో పశువులకు పచ్చిచొప్ప కొస్తుండగా అకస్మాతుగా కొండచిలువ కనిపించడంతో భయంతో పరుగులు తీశాడు. విషయాన్ని పక్క పొలంలో ఉన్న రైతులకు చెప్పడంతో అక్కడికి వెళ్లి కర్రలతో కొట్టిచంపేశారు. రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

ఆయిల్‌పాం సాగుతో అధిక లాభాలు



ఎదిరలో డ్రిప్ మెటీరియల్‌ను పరిశీలిస్తున్న జిల్లా ఉద్యానశాఖ అధికారి వేణుగోపాల్

మహబూబ్‌నగర్ (వ్యవసాయం): ఆయిల్‌పాం సాగుతో అధిక ఆదాయం పొందవచ్చని జిల్లా ఉద్యానశాఖ అధికారి వేణుగోపాల్ అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ అర్బన్ మండలంలోని ఎదిర, దివిటిపల్లి గ్రామాలను ఆయన సందర్శించారు. ఎదిరలో విష్ణువర్ధన్‌రెడ్డి సబ్సిడీపై ఇచ్చిన డ్రిప్ మెటీరియల్‌ను పరిశీలించి రైతు సాగు చేసిన మామిడి తోటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. దివిటిపల్లిలో రాజేశ్వర్‌రెడ్డి రెండెకరాలలో సాగు చేసిన గులాబీ తోటను పరిశీలించారు. గులాబీకి తెగుళ్లు, సస్యరక్షణ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు ఆయిల్‌పాంతో పాటు పండ్లు, పూలతోటలు సాగు చేసుకోవాలని, ఆయా తోటలు పెట్టడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధ్యమన్నారు. ఆయిల్‌పాం సాగు చేసిన రైతులకు ప్రభుత్వం డ్రిప్ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. డ్రిప్ పైపులపై కూరగాయల రైతులకు సబ్సిడీ ఉంటుందన్నారు. ప్రభుత్వం ఆయిల్‌పాం తోటల సాగుకు మంజూరు చేస్తున్న రాయితీలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల ఉద్యానశాఖ అధికారి స్వప్న పాల్గొన్నారు.

అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నవాబుపేట: వర్షాకాలం నేపథ్యంలో అందరు అంటూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండేలా ప్రజల కు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఎంపీడీఓ జయరాం నాయక్ సూచించారు. బుధవా రం మండల కేంద్రంలో మండల అధికారులు, పంచాయతీ సిబ్బందితో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీజన్‌లో అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉందని, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పథకంలో త్వరలో జరిగే సామాజిక తనిఖీ కోసం అన్ని పత్రాలు సిద్ధం చేసుకోవాలని ఉ పాధి సిబ్బందికి సూచించారు. వనమహోత్సం అ న్ని గ్రామాల్లో చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో సామూహిక ఇంకుడు గుంతలకు సంబంధించి సి బ్బంది పరిశీలన చేసి వాటిని గ్రామానికి రెండుకు తగ్గకుండా ఏర్పాటు చేయాలని ఆయన సూచించా రు. ఎంఈఓ నాగ్యనాయక్, ఈఓపీఆర్డీ నసిర్‌అహ్మద్, ఏపీఓ జ్యోతి పాల్గొన్నారు.



గాధిర్యాల్‌లో ఇంటింటా ఫీవర్ సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

మహమ్మదాబాద్: సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలని గాధిర్యాల్ హెల్త్‌సెంటర్ వైద్యాధికారి నిఖిల్‌రెడ్డి తెలిపారు.గాధిర్యాల్‌లో ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు వృద్ధులు జ్వరంతో బాధపడుతుండంతో వారిని ఆస్పత్రికి పంపించారు. తాగునీరు, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఇళ్లపక్కన మురుగు కాలువలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ సిబ్బంది శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ హైమద్, గ్రామ కార్యదర్శి హాజీ, ఏఎన్‌ఎం నిర్మల, ఆశా కార్యకర్తలు ఎస్ లక్ష్మి, ఎన్ లక్ష్మి ఉన్నారు.

‘రంగసముద్రం’ నీటిని వదలాలి



జలాశయం వద్ద అధికారులతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

వనపర్తి రూరల్: రంగసముద్రం రిజర్వాయర్ నుంచి భీమా కాల్వ ద్వారా వీపనగండ్ల, చిన్నంబావి మండలాలకు వెంటనే సాగునీరు విడుదల చేయాలని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నీటి పారుదలశాఖ అధికారులను ఆదేశించారు. సాగునీరు విడుదల చేయడం లేదని ఆయా మండలాల రైతులు మంత్రికి ఫిర్యాదు చేయడంతో బుధవారం ఆయన శ్రీరంగాపురంలోని రంగ సముద్రం జలాశయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జలాశయంలో పూర్తిస్థాయి నీటిమట్టం ఉన్నప్పటికీ సాగు నీరు ఎందుకు వదలడం లేదని అధికారులను ప్రశ్నించారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయకట్టు అవసరాలకు అనుగుణంగా నీటిని విడుదల చేయాలని.. రోజువారీగా ఎంత నీరు విడుదల చేస్తున్నారో లాగ్‌బుక్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించా రు. మంత్రి వెంట ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ కేశవరావు, డీఈలు కిరణ్‌కుమార్, రాజ్‌కుమార్, ఏఈ ఈ వినయ్‌కుమార్, ఏఈ అక్షయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

రహదారి మరమ్మతు చేపట్టాలి

భూత్పూర్: పట్టణంలో జడ్చర్ల వైపు వెళ్లేదారిలో ఇంటర్నల్ రహదారి మరమ్మతు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. జాతీయ రహదారి విస్తరణ పనులను ఎల్‌అండ్ టీ కంపెనీ వారు కాంట్రాక్టు పని చేపట్టారు. ఇంటర్నల్ రోడ్డు మూడు చోట్ల రోడ్డు మరమ్మతు చేపట్టినా చౌరస్తా నుంచి జడ్చర్ల వైపు వెళ్లే రోడ్డు మరమ్మతు చేపట్టడంతో కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదు. బీటీ రోడ్డు మరమ్మతు చేపట్టాలని మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి కాలనీ వాసులు తీసుకొచ్చినా ఫలితం లేదన్నారు. వర్షాలు పడటంతో రహదారిపై నడవడానికి సైతం ఇబ్బందిగా మారింది. అధికారులు చొరవ తీసుకొని ఇంటర్నల్ రోడ్డును మరమ్మతు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరతున్నారు.



గుంతల మయంగా మారిన చౌరస్తా నుంచి జడ్చర్ల వైపు వెళ్లే ఇంటర్నల్ రహదారి

డైనింగ్‌హాల్‌కు భూమిపూజ

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పీయూలో బాలికల హాస్టల్‌లో నూతనంగా నిర్మిస్తున్న ఎక్స్‌టెంక్షన్ డైనింగ్‌హాల్ నిర్మాణానికి వీసీ శ్రీనివాస్ భూమిపూజ నిర్వహించారు. ఈ మేరకు పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా డైనింగ్ హాల్ ఉపయోగపడనుంది. కార్యక్రమంలో రిజిస్ట్రార్ రమేష్ బాబు, ఆడిట్‌సెల్ డైరెక్టర్ చంద్రకిరణ్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

నగరేశ్వరుడికి శ్రావణమాస పూజలు



దామరగిద్ద: మండల కేంద్రంలోని నగరేశ్వర ఆలయంలో బుధవారం శ్రావణ మాస ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలు అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కలు సమర్పించుకున్నారు. కార్యక్రమంలో అర్చకులు, మహిళలు పాల్గొన్నారు.